News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :294 | ఖమ్మం | శుక్రవారం డిసెంబర్ 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



- ప్రధాని వద్దకు వెళ్లి గ్లోబల్ సమిట్‌కు స్వయంగా ఆహ్వానించా
- రెండేళ్లలో.. ఒక్క గంట కూడా సెలవు తీసుకోలేదు
- ఎన్నికల కోడ్ ముగియగానే 40 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపడతాం
- ఆదిలాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

# ఎర్రబస్సు ఎరగని ప్రాంతానికి ఎయిర్ బస్సు తెప్పిస్తా

ఎన్నికలప్పుడే రాజకీయమని..ఆ తర్వాత అభివృద్ధి, సంక్షేమమే ప్రగతి మార్గాలుగా పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రాధినేతగా పదవీ బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలో ఒక్క రోజు, ఒక్క గంట కూడా సెలవు తీసుకోలేదన్నారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవి వరించినా.. ఎలాంటి ఒడుదొడుకులకు తావివ్వకుండా ప్రజల గౌరవ, మర్యాదలు పొందేందుకు నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో గురువారం నిర్వహించిన 'ప్రజా పాలన- ప్రజా విజయోత్సవ' సంబరాల సందర్భంగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి రూ.260.45 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు.



## రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం..

### మేం వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్

- జీడిమెంట్ల పారిశ్రామికవాడలో పర్యటించిన కేటీఆర్ నేతృత్వంలోని నిజనిర్ధారణ బృందం
- అనుముల రేవంత్ రెడ్డి కాదు.. అవినీతి కొండ అని విమర్శ
- ఢిల్లీకి మూటలు పంపించే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని వ్యాఖ్య

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం తక్కువ ధరకు విక్రయించిన భూములను వెనక్కి తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల పారిశ్రామిక పార్క్‌లో పర్యటించింది.

వివరాలు 2లో..

## భారీగా అక్రమాస్తులు..

### ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్ అరెస్ట్

- అవినీతి నిరోధక విభాగానికి చిక్కిన మరో తిమింగలం
- సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు అరెస్ట్
- ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో వ్యవసాయ భూముల గుర్తింపు
- హైడ్రాకు తప్పుడు సమాచారమివ్వడంపై గతంలోనే కేసు

ఏసీబీకి మరో అవినీతి తిమింగలం చిక్కింది. రంగారెడ్డి జిల్లా సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కొంత శ్రీనివాసులు కూడబెట్టిన అక్రమాస్తులను ఏసీబీ గుర్తించింది. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలో ఉంటున్న శ్రీనివాసులు ఇంటితో పాటు హైదరాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అతని, సన్నిహితులు, బినామీలు, బంధువుల ఇళ్లలో మొత్తం ఏడు ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజామున ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలోనూ సోదాలు జరిగాయి. అక్రమార్జనకు సంబంధించిన కీలక దస్త్రాల్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాల్లో రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూములు, ప్లాట్లు, నగదు, కార్లను గుర్తించారు. అందుకు సంబంధించిన



లెక్కల్ని చూపడంలో శ్రీనివాసులు విఫలం కావడంతో వాటిని స్వాధీనం చేసుకున్న అధికారులు ఆయనపై

వివరాలు 2లో..

## నా మిత్రుడు పుతిన్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది



- రెండ్రోజుల పర్యటన కోసం భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్
- విమానాశ్రయంలోనే పుతిన్‌కు స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొననున్న ఇరువురు నేతలు
- రక్షణ, వాణిజ్యం, ఇంధన రంగాలపై కీలక ఒప్పందాల రూపకల్పన
- కాలపరీక్షకు నిలిచిన మన స్నేహబంధం అంటూ మోదీ ట్వీట్

వివరాలు 2లో..

## ఇండిగోకేమైంది

### మరింత పెరిగిన కష్టాలు

### 550కిపైగా విమానాల రద్దు

### హైదరాబాద్‌లోనే 79 నిలిపివేత



నిర్వహణపరమైన లోపాల కారణంగా హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, దిల్లీ, ముంబయిల్లోని విమానాశ్రయాల్లో గురువారమూ ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు.

వివరాలు 2లో..



## ప్రతిపక్ష నేతను కలవొద్దని విదేశీ నేతలకు చెబుతున్నారు

దిల్లీ: విదేశీ అతిథులు భారత్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతను కలవకూడదని వారికి కేంద్ర ప్రభుత్వం చెబుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇది పూర్తిగా వారి అభద్రతా భావానికి నిదర్శనమని విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'విదేశీ అతిథులు సాధారణంగా ప్రతిపక్ష నేతను కూడా కలుస్తారు. ఇది పార్లమెంటరీ సంప్రదాయం.

వివరాలు 2లో..

## రూ.300 కోట్ల భూవివాదం..

## మంత్రి పొంగులేటి కంపెనీపై ఎఫ్ఐఆర్!



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సంస్థపై భూకబ్జా ఆరోపణలు
- హైదరాబాద్ శివార్లలో రూ.300 కోట్ల విలువైన భూమిపై వివాదం
- అర్ధరాత్రి జేసీబీలతో ప్రహరీగోడ, గోశాలను కూల్చివేశారని ఫిర్యాదు
- రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు పలువురిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు
- ఆరోపణలు నిరాధారం అన్న మంత్రి పొంగులేటి

వివరాలు 2లో..

## 'పోలవరం-బనకచర్ల'పై అంగీకారమేదీ తెలపలేదు



- కొన్ని రాష్ట్రాలు ఇంకా అభిప్రాయాలే చెప్పలేదు
- తెలంగాణ ఈఎన్సీకి సీడబ్ల్యూసీ లేఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇదివరకు ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు(ఏపీ ప్రభుత్వం ఈ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీని ఇటీవల రద్దు చేసుకుంది)కు తాము సూత్రప్రాయ అంగీకారమేదీ తెలపలేదని కేంద్ర జల

వివరాలు 2లో..

# ఎర్రబస్సు ఎరగని ప్రాంతానికి ఎయిర్ బస్సు తెప్పిస్తా

అనంతరం భాజపా ఎమ్మెల్యే శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ..'రాష్ట్రాన్ని పట్టిపీడించిన ప్రభుత్వాన్ని 2023లో ప్రజలు మట్టికరిపించారు. భారత రాష్ట్ర సమితిపదేళ్ల పాలనలో ప్రతిపక్ష సభ్యులుగా ఉన్న నేను, సీతక్క అసెంబ్లీకి వెళ్తే పోలీసులతో నిర్బంధించారు. ప్రభుత్వ బహిరంగ సభల్లో ప్రతిపక్ష నేతలకు పాల్గొనే అవకాశం ఇవ్వలేదు. ఇచ్చినా మాట్లాడనిచ్చేవారు కాదు.. కాంగ్రెస్ పాలనలో అలాంటివాటికి తావులేదు. భాజపాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం కల్పించాం. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీతో పాటు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రుల వద్దకు నేనే వెళ్లి ఆహ్వానించా. మాకు రాష్ట్రాభివృద్ధి ముఖ్యం.. ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్, ఇరిగేషన్ లక్ష్యాలతో ముందుకెళు తున్నాం.

**తుమ్మిడిహెట్టి టెండర్లు పిలిచాం**

పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాలుగైదు రోజుల్లోనే మొదటి పర్యటనగా నిర్మల్ వచ్చా. ఆ తర్వాత కుమురంభీం, రాంజీగోండ్ స్ఫూర్తితో ఆదివాసీ, దళిత, గిరిజన దండోరా సభ పేరిట ఇంద్రవెల్లిలో తొలి బహిరంగ సభ నిర్వహించటమే కాదు. సీఎం అయ్యాక ఇంద్రవెల్లిని స్మారక కేంద్రంగా, పర్యాటక ప్రాంతంగా మార్చేలా తొలిసంతకం చేశా.. తుమ్మిడిహెట్టి వద్ద బీఆర్ అంబేడ్కర్ సుజల స్రవంతి పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ఓ పెద్దమనిషి కరీంనగర్‌లో కాళేశ్వరంగా పేరుమార్చి కూలేశ్వరం చేశారు. అందులో మింగిన డబ్బులు ఆయన ఇంట్లో కనక వర్షం కురిపించాయి తప్పితే.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు చుక్కనీరు ఇవ్వలేదు. తాజాగా రెండ్రోజుల కిందట తుమ్మిడిహెట్టి వద్దనే 150 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు నిర్మించేలా టెండర్లు పిలిచాం.. అక్కడే ప్రాజెక్టు నిర్మిస్తాం. ప్రజల సొమ్ము తిన్నోడెవరూ బాగుపడరు. ఏమీ చేయకుండా మింగేసిన రూ.కోట్ల డబ్బుల కోసం కుమారుడు, కుమార్తె, అల్లుడు ఎలా కొట్టుకుంటున్నారో.. మీకు తెలిసిందే. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచోడిని సర్పంచిగా ఎన్నుకోండి.. యువత ఆసక్తితో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, ఇంజినీర్లు, డాక్టర్లుగా ఎదగాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుంది. ఇప్పటికే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఎన్నికల కోడ్ ముగియగానే మరో 40 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపడతాం' అని సీఎం వెల్లడించారు. అనంతరం ఆదిలాబాద్ పట్టణంలోని 160 స్వయం సహాయక బృందాలకు రూ.69.33 కోట్లతో కూడిన బ్యాంకు లింకేజీ చెక్కు అందజేశారు.

**ఎర్రబస్సు ఎరగని ప్రాంతానికి ఎయిర్ బస్సు తెప్పిస్తా**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై సీఎం వరాల జల్లు కురిపించారు. విశ్వవిద్యాలయం మంజూరు చేస్తున్నానని, స్థల సేకరణ బాధ్యత ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డికి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేయాలని ఉందని, దానికి ఇంద్రవెల్లి, లేదంటే కుమురంభీం విశ్వవిద్యాలయం పేరుపెట్టాలని ఉందని మనసులో మాట చెప్పారు. 'ఆదిలాబాద్‌లో ఏడాది వ్యవధిలో ఎయిర్‌పోర్టు తెస్తాం.. ఎర్రబస్సు ఎరగని ప్రాంతానికి ఎయిర్ బస్సు తెప్పించే బాధ్యత నాది. రైతులకు నష్టం కలగకుండా సోయా, జొన్నల కొనుగోళ్లు చేయిస్తాం. చనాఖ-కోర్ట బ్యారేజీ పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. ఎంపీ గోడం నగేశ్ సూచనకు అనుగుణంగా ఎన్నికలయ్యాక రెండు నెలల్లో ఆదిలాబాద్ వచ్చి ఉమ్మడి జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తా. ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తా' అని భరోసానిచ్చారు. భాజపా నేతలు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించగలిగితే పోలంబాట కింద రోడ్లు వేయించే బాధ్యత తీసుకుంటానని సీఎం తెలిపారు. రాష్ట్రంలోనే నమూనాగా ఆదిలాబాద్ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తానని.. మళ్లీ వస్తానని చెప్పారు. సభలో ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, గడ్డం వినోద్, మాజీ మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, వేణుగోపాలాచారి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# రూ.300 కోట్ల భూవివాదం.. మంత్రి పొంగులేటి కంపెనీపై ఎఫ్ఐఆర్!

- మొదటి పేజి తరువాయి

ఈ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఉన్న తమ భూమిని కబ్జా చేసేందుకు నవంబర్ 30వ తేదీ అర్ధరాత్రి ప్రయత్నం జరిగిందని పల్లవి షా అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 70 మంది ముసుగులు ధరించిన వ్యక్తులు నాలుగు జేసీబీలతో అక్రమంగా ప్రవేశించి, ఆస్తి చుట్టూ ఉన్న ప్రహరీ గోడను ధ్వంసం చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిని అడ్డుకోబోయిన తమ సిబ్బంది శివ చరణ్, శ్రీను, ధరంపాల్‌పై దాడి చేసి, చట్టవిరుద్ధంగా నిర్బంధించారని తెలిపారు.

భూమికి సంబంధించి జిల్లా కోర్టు, హైకోర్టు నుంచి ఇంజక్షన్ ఉత్తర్వులు ఉన్నాయని చెప్పినా దుండగులు వినలేదని, స్థలంలోని గోశాలను, సెక్యూరిటీ గార్డు టెంట్‌ను కూడా కూల్చివేశారని బాధితురాలు ఆరోపించారు. దుండగులు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరు చెప్పినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.పల్లవి షా ఫిర్యాదు మేరకు పోలీసులు రాఘవ కన్‌స్ట్రక్షన్స్, న్యూజెన్ బిల్డర్స్ సంస్థలతో

పాటు సుధీర్ షా, ప్రశాంత్ తదితరులపై అక్రమ చొరబాటు, దాడి, అక్రమ నిర్బంధం వంటి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయితే, ఈ ఆరోపణలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖండించారు. తన కుటుంబ సంస్థపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న భూవివాదమని, దీనితో తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.:తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి చెందిన నిర్మాణ సంస్థపై భారీ భూకబ్జా ఆరోపణలు వెల్లువెత్తాయి. హైదరాబాద్ శివార్లలో రూ.300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలతో మంత్రి కుమారుడు హర్షా రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# నా మిత్రుడు పుతిన్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల కీలక పర్యటన కోసం గురువారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ఈ పర్యటనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి పుతిన్‌కు సాదరంగా స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని, ఒకరినొకరు పలకరించుకున్నారు. అనంతరం ఒకే వాహనంలో విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లడం ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ ప్రత్యేక స్వాగతంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనతో జరగబోయే సమావేశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది, ఇది మన ప్రజలకు ఎంతో మేలు చేసింది" అని పేర్కొన్నారు.

గురువారం రాత్రి ప్రధాని మోదీ తన అధికారిక నివాసమైన లోక్ కల్యాణ్ మార్గ్‌లో

పుతిన్‌కు ప్రైవేట్ విందు ఏర్పాటు చేశారు. గత ఏడాది మాస్కో పర్యటనలో పుతిన్ కూడా మోదీకి ఇదే తరహాలో ఆతిథ్యం ఇచ్చారు. 2022లో ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటన నేపథ్యంలో ఢిల్లీ వీధులన్నీ పుతిన్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన బ్యానర్లతో నిండిపోయాయి.శుక్రవారం జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం ఇరు దేశాల మధ్య సంబంధాలలో అత్యంత కీలకమైనది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో జరుగుతున్న

ఈ సమావేశంలో రక్షణ సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. దీంతో పాటు వాణిజ్యం, ఇంధన భాగస్వామ్యం, శాస్త్ర సాంకేతిక రంగాలపై కూడా విస్తృతంగా చర్చించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు జరగనున్నాయి. ఈ పర్యటన ఇరు దేశాల 'ప్రత్యేక మరియు విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# భారీగా అక్రమాస్తులు.. ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్ అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. మహబూబ్‌నగర్‌లోని శ్రీనివాసులు ఇంట్లో అధికారులు స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

**ప్రభుత్వ భూములు ప్రైవేటు పరం**

శ్రీనివాసులు తన సర్వీసులో ఎక్కువగా ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనే పనిచేశారు. తొలుత మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సర్వేయర్‌గా పనిచేసిన శ్రీనివాసులు.. అదే జిల్లాలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో ఎక్కువగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే పనిచేశారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉంటూనే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకూ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. సర్వేనంబర్లను మార్చి చూపడం.. తప్పుడు సర్వే నివేదికలతో ప్రభుత్వ భూములను ప్రైవేటు పరం చేయడం ద్వారా అక్రమాస్తులు కూడగట్టినట్లు అధికారులు చెబుతున్నారు. దీనికితోడు గతంలో హైడ్రాకు తప్పుడు సమాచారమిచ్చారని ఇతనిపై క్రిమినల్ కేసు ఉంది. నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట స్థలాన్ని ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టేందుకు శ్రీనివాసులు సహకరించినట్లు గతేడాది హైడ్రాకు ఫిర్యాదు అందింది. దీనిపై హైడ్రా సమాచారం అడిగితే తొలుత ప్రైవేటు స్థలమంటూ.. తర్వాత ప్రభుత్వానిదంటూ విరుద్ధ సమాధానాలిచ్చారు. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న మూడు భవనాలకు మినహాయింపు ఇచ్చినట్లు ఫిర్యాదులందాయి. ఈ వ్యవహారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనివాసులుతో పాటు మరికొందరు అధికారులపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం గతేడాది ఆగస్టులో కేసు నమోదు చేసింది. మరోవైపు తన అక్రమాలపై జరిగే విచారణలను ముందుకు సాగనీయకుండా ఒత్తిడి తీసుకురావడంలో దిట్ట అని శ్రీనివాసులుకు పేరుండటం గమనార్హం.

**ఆదాయానికి మించిన ఆస్తులు ఇలా..**

నారాయణపేట జిల్లా కృష్ణా మండలంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్/రైస్‌మిల్లు

కర్ణాటకలో 11, ఏపీలోని అనంతపురం జిల్లాలో 11 ఎకరాల వ్యవసాయ భూములు

మహబూబ్‌నగర్‌లో 4, నారాయణపేట జిల్లాలో 3 ప్లాట్లు

రూ.5 లక్షల నగదు

సుమారు 1.6 కిలోల బంగారు ఆభరణాలు.. 770 గ్రాముల వెండి వస్తువులు

కియా సెల్టోస్, ఇన్నోవా హైక్రాస్ కారు

# 'పోలవరం-బనకచర్ల'పై అంగీకారమేదీ తెలపలేదు

- మొదటి పేజి తరువాయి

సంఘం స్పష్టం చేసింది. ఈ ఏడాది అక్టోబరు 6న ఈ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏపీ సర్కారు టెండరు పిలిచిన నేపథ్యంలో..ప్రాజెక్టు సర్వే, డీపీఆర్‌తోపాటు ఇతర పనులు చేపట్టకుండా నిలువరించాలంటూ తెలంగాణ ఈఎన్సీ అదే నెల 10న సీడబ్ల్యూసీకి లేఖ రాశారు. స్పందించిన సీడబ్ల్యూసీ గురువారం ప్రత్యుత్తరం రాసింది. అందులోని ముఖ్యాంశాలివీ..

రూ.81,900 కోట్ల ప్రతిపాదిత అంచనాలతో ఈ ఏడాది మే నెల 22న ఏపీ ప్రభుత్వం పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు(పీఎఫ్ఆర్) పంపింది. టెక్నో ఎకనామికల్ అనుమతులు కోరింది.

పీఎఫ్ఆర్‌ను కృష్ణా, గోదావరి బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీతోపాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు పంపి, వారి అభిప్రాయాలను కోరాం. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు అభిప్రాయాలు, పరిశీలనలను పంపాయి.

డీపీఆర్ రూపొందించుకోవడానికి ఈ రోజు వరకు ఏపీ ప్రభుత్వానికి అనుమతులేవీ ఇవ్వలేదు. అనుమతులు వచ్చాకే డీపీఆర్ రూపొందించుకోవాలని సీడబ్ల్యూసీలోని ప్రాజెక్టుల స్క్రీనింగ్ కమిటీ సూచించడంతోపాటు.. అంతర్రాష్ట్ర జల వివాదాలను పరిగణనలోకి తీసుకుని, సంబంధిత నివేదికలు అందజేయాలని లేఖ రాసింది. దీనిపై జులై 14న ఏపీ ప్రభుత్వం జవాబు అందజేసింది.

ప్రాజెక్టు కింద సృష్టించాలనుకున్న కొత్త ఆయకట్టు, స్థిరీకరణ, నీటి వినియోగంపై సమగ్ర వివరాలను ఇవ్వాలని జులై 3న సీడబ్ల్యూసీ మరో లేఖ రాసింది. ఏపీ..జులై 14న సంబంధిత వివరాలను పంపింది. ఆయా అంశాలు స్పష్టంగా లేకపోవడం, నీటి లభ్యత వివరాలలో గందరగోళం ఉండటంతో తిరిగి పంపాలని కోరాం. అనంతరం ఏపీ ప్రాజెక్టు అధికారులతో సమావేశం నిర్వహించాం. స్పష్టమైన వివరాలు తెలియజేయాలని, ప్రాజెక్టు కింద ఈ మేరకు నీళు అవసరమవుతాయో స్పష్టంచేయాలని కోరాం. అక్టోబరు 16న ఏపీ హైడ్రాలజీ విభాగం.. సంబంధిత వివరాలను అందజేసింది. వాటిని సీడబ్ల్యూసీ పరిశీలిస్తోంది. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. హైడ్రాలజీకి సంబంధించి కంప్లయన్స్ రిపోర్టు ఇవ్వాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరగా.. అక్టోబరు 27న అందజేసింది. ఆ నివేదిక కూడా పరిశీలనలోనే ఉంది. పీఎఫ్ఆర్‌పై కొన్ని రాష్ట్రాల నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు' అని సీడబ్ల్యూసీ వివరించింది.

# ప్రతిపక్ష నేతను కలవొద్దని విదేశీ నేతలకు చెబుతున్నారు

- మొదటి పేజి తరువాయి

దీనిని ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాలశాఖ పాటించడంలేదు. విదేశీ అతిథులు భారత్‌కు వచ్చినప్పుడు, నేను విదేశాలకు వెళ్లినప్పుడూ ప్రభుత్వం ప్రతిపక్ష నేతను కలవొద్దని చెబుతూ వస్తోంది. కేవలం ప్రభుత్వమే దేశాన్ని నడపదు. మేం కూడా భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాం. విదేశీ నాయకులు ప్రతిపక్షాల అభిప్రాయాలు కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం' అని రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ కూడా దీనిపై స్పందించారు. 'విదేశీ అతిథులు ప్రతిపక్ష నేతను కలవడం ప్రోటోకాల్. ప్రజాస్వామ్యంలో కొన్ని నిబంధనలు, సంప్రదాయాలు పాటించాల్సిందే. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఇతర స్వరాలకు చోటివ్వకూడదని చూస్తోంది' అని విమర్శించారు.

**అవి పచ్చి అబద్ధాలు: భాజపా**

ఈ ఆరోపణల్ని భాజపా ముఖ్య అధికార ప్రతినిధి అనిల్ బలూనీ ఖండించారు. అవన్నీ పచ్చి అబద్ధాలని 'ఎక్స్'లో పేర్కొంటూ.. న్యూజిలాండ్, మారిషస్ ప్రధానులతో రాహుల్ కలిసిన ఫొటోలను జతచేశారు. గత ఒకటిన్నరేళ్లలో ఇలా ఐదుగురు నేతలతో ఆయన సమావేశమయ్యారని తేదీలతో సహా చెప్పారు. విపక్షనేత బాధ్యతతో మెలగాలని భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర హితవుపలికారు.

# రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం..

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, అనుముల రేవంత్ రెడ్డి కాదని, ఆయన అవినీతి అనకొండ అని విమర్శించారు. కోట్లాది రూపాయల భూకుంభకోణంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల కోసం, పరిశ్రమల కోసం కేటాయించాల్సిన భూములను రేవంత్ రెడ్డి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అమ్మి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని ఆ సొమ్మును ఢిల్లీకి తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

ఢిల్లీకి నిధులు తరలించే ప్రయత్నాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. గజం ధర రూ.లక్షన్నర పలుకుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.4,000కే అప్పగిస్తోందని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఒకచోట, హిల్ట్ పాలసీ పేరుతో మరొకచోట రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూల్చివేస్తున్నారని, కానీ పెద్దవాళ్లకు మాత్రం భూములు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఇండిగోకేమైంది

- మొదటి పేజి తరువాయి

పలు విమానాలు రద్దుకావడంతోపాటు ఆలస్యంగా నడస్తుండటంతో గందరగోళం నెలకొంది. దేశంలోనే అతి పెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో విమానాల్లోని ప్రతి మూడింటిలో రెండు ఆలస్యంగా నడిచాయి. గురువారం మొత్తం 550కిపైగా జాతీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి. మిగతావి ఆలస్యంగా నడిచాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 79 విమానాలు రద్దయ్యాయి. దిల్లీలో 172, ముంబయిలో 118, బెంగళూరులో 100, కోల్‌కతాలో 35, చెన్నైలో 26, గోవాలో 11 రద్దయ్యాయి. విమానాల రద్దు సమాచారాన్ని ప్రయాణికులకు సరైన సమయంలో చెప్పకపోవడంతో వందల మంది శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చారు. చెక్-ఇన్ పూర్తయి లోపలికి వెళ్లాక మీరు వెళ్లాల్సిన విమానం రద్దయిందంటూ చెప్పడంతో ఇండిగో ఎయిర్‌లైన్స్ సిబ్బందిపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందిలో ఒకరిపై ప్రయాణికులు దాడి చేశారు. తొలుత వివిధ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన 20 విమానాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే 20 విమానాలు మాత్రమే రద్దయ్యాయంటూ ఇండిగో సిబ్బంది ప్రకటించారు. కానీ వీటికి అదనంగా 39 విమానాలను రద్దు చేయడంతో వేల మందిపై ప్రభావం పడింది. మరోవైపు నిర్దేశిత సమయానికన్నా ఆలస్యంగా విమానాలు బయల్దేరుతాయన్న సమాచారంతో సుమారు 3వేల మంది ప్రయాణికులు గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 4గంటల వరకూ ఎదురుచూశారు. చెన్నైలో ఒక వివాహానికి హాజరయ్యేందుకు హైదరాబాద్‌కు చెందిన 20 మంది టికెట్లు బుక్ చేసుకున్నారు. ఉదయం 6.30 గంటలకు విమానం బయల్దేరుతుందని సంక్షిప్త సమాచారం రాగా తెల్లవారుజామున 5 గంటలకే వారు విమానాశ్రయం చేరుకున్నారు. విమానం వెళ్లేందుకు ఆలస్యమవుతుందని, ఉదయం 10.30 గంటలకు పంపుతామంటూ చెప్పడంతో వారు సరే అన్నారు. మధ్యాహ్నం 2 గంటలైనా విమానం రాకపోవడంతో వారు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యారు. హైదరాబాద్ నుంచి కొచ్చిన్‌కు వెళ్లాల్సిన విమానం గురువారం కూడా రద్దవడంతో శబరిమలకు వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు విమానాశ్రయంలో నిరసన చేపట్టారు.

**ఫిబ్రవరి వరకూ ఇంతేనా...!**

విమాన సేవలను సాధారణ స్థితికి తేవడమే తమ తక్షణ లక్ష్యమని, సమయ పాలనపై పని చేస్తున్నామని, అయితే అది అంత సులభం కాదని ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరికి 10కిగానీ ఇండిగో విమానాలన్నీ సాధారణ స్థాయికి చేరుకోలేవని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 8 నుంచి విమానాలను తగ్గించనున్నట్లు వెల్లడించారు. ఈ వివరాలను గురువారం ఇండిగో సంస్థ డీజీసీఏకు అందించింది. ఇండిగో విమానాల గందరగోళంపై పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు గురువారం అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అతి త్వరగా విమానాలను సాధారణ స్థితికి చేర్చాలని, ఛార్జీలను పెంచే చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

# గోల్డ్ బిజినెస్ పేరుతో మోసం..లక్షల్లో డబ్బులు వసూలు.. సీఐ భార్య అరెస్ట్

గోల్డ్, గ్రానైట్ బిజినెస్ పేరుతో మోసం..అధిక వడ్డీ ఇస్తామని ఒక్కొక్కరినుంచి లక్షల్లో వసూలు చేసింది. లక్షలు వసూలు చేశావు.. మా డబ్బు ఎప్పుడు తిరిగిస్తావు అని అడిగితే ..సీఐ భార్యను నన్నే డబ్బులు అడుగుతావా బెదిరింపులకు పాల్పడింది. చివరికి కటకటాల పాలయ్యింది. సూర్యాపేట జిల్లా మునగాల సీఐ భార్య కవితారెడ్డి.. బంగారం, గ్రానైట్ బిజినెస్ ల పేరుతో అమాయకులనుంచి లక్షలు వసూలు చేసి డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడటంతో ఆమెపై కేసులు నమోదు చేశారు పోలీసులు. హయత్ నగర్ లో నమోదై న కేసులో కవితారెడ్డిని నాగోల్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు హయత్ నగర్ పోలీసులు. నాగోల్ లో నివాసం ఉంటు బోటిక్ బిజినెస్ చేస్తూ కస్టమర్లను సైతం మోసం చేసింది కవితారెడ్డి. ఆమె మోసం చేసిన వాళ్లలో ఆమె డ్రైవరే మొదటి బాధితుడు. ఆమె మాటలు నమ్మిన రూ.30 లక్షలు ఇచ్చాడు. డబ్బుల గురించి అడిగితే బెదిరింపులకు పాల్పడింది.. సీఐ భార్యను నన్నే డబ్బులు అడుగుతావా అంటూ బెదిరించింది. దీంతో హయత్ నగర్ పోలీసులను ఆశ్రయించారు మధు, అతని స్నేహితుడు. రంగంలోకి దిగిన పోలీసులు కవితారెడ్డిని నాగోల్ లో అరెస్ట్ చేశారు. కవితారెడ్డి బాధితులు చాలామంది ఉన్నట్లు తెలుస్తోంది.

ఉంటే.. గత కొంతకాలంగా నాగోల్ లో ఉంటూ స్నేహితురాలితో బొటిక్ బిజినెస్ చేస్తున్న కవితా రెడ్డి.. కస్టమర్లను సైతం మోసం చేసినట్లు గుర్తించారు పోలీసులు. ఇదిలా ఉంటే కవితారెడ్డి ఆమె భర్తతో దూరంగా ఉంటున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

## పాపకొల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి తన నామినేషన్ దాఖలు చేసిన - టిపిసిసి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్.





**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లో పాపకొల్లు పంచాయితీ భావిభారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ ప్రేరణతో%ా% తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో.. ప్రజా సంక్షేమ పథకాల రూపకర్త ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో.. వైరా నియోజకవర్గ ప్రజల ఆరాధ్య నాయకుడు,ఎమ్మెల్యే శ్రీ మాలోతు రామదాసు నాయక్ శిష్యుడిగా%ా%గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయుడిగా నిలుస్తూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ
జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా,భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ,యువత ఆశయాలను ప్రతిబింబించే ప్రశ్నించే గొంతుగా ఎదిగిన యువ నాయకుడు నవీన్ రాథోడ్ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి తన నామినేషన్ దాఖలు చేశారు.గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాకల్పన %–% ఈ మూడు ఆధారాలతో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా సేవ చేయాలని ఆయన సంకల్పం.
ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నునావత్ మోహన్ నాయక్, బాదావత్ అశోక్, బాదావత్ నరేష్ మరియు తదితరులు ఉన్నారు.

## హామీ ఇస్తున్న ఆదరించండి అభివృద్ధి చేస్తా,కొండి మల్లేశం



**డిసెంబర్ 04 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన, కొండి మల్లేశం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న నన్ను, పోలంపల్లి గ్రామ ప్రజలకు అక్కాచెల్లెండ్ల కు అన్నాదమ్ములకు యువతకు నమస్కరిస్తూన్న, సర్పంచ్ బరిలో ఉన్నందుకుగాను గ్రామంలో ముఖ్యమైన సమస్య నీటి సమస్య ఇందుకుగాను ప్రణాళిక తయారు చేసి ఇంటింటికి మంచినీరు మరియు పరిశుభ్రత అందిస్తానని అదే విధంగా యువతకు మంచి సందేశాన్ని అందిస్తూ ఉపాది మార్గాలను చూపిస్తానని మరియు గ్రామ చౌరస్తా వద్ద మహిళలు రాత్రిపూట బస్సు దిగి రావడానికి బయపడుతున్నారు కావున అక్కడ హైమాస్ట్ లైట్ వేయించి అక్కడ ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తా అలానే గ్రామంలో మెయిన్ చౌరస్తాల వద్ద కూడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానాని హమి ఇస్తున్నాను,అలానే అర్హులైన అందరికీ పింఛన్లు వచ్చేలా, కృషి చేస్తాను, తెలిపారు,
సదా మీ సేవలో
కొండి మల్లేశం, పోలంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి,

## వంకాయలపాటి త్రివేణి విజయానికి కృషి చేయండి.

- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచగ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచిగా పోటీ చేస్తున్న సిపిఎం, బిజెపి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి వంకాయలపాటి త్రివేణి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. ఆయన గురువారంవంకాయలపాటి లచ్చయ్య ఇంటిదగ్గర జరిగిన సిపిఎం, బిజెపి ,టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో మూడు పార్టీల కలయికతో త్రివేణి విజయం నల్లేరు మీద నడక లాంటిదని, దీనిని ఎవరు ఆపలేరు అని ఆయన తెలిపారు .గత ఎన్నికల్లో రెండు పార్టీలు వేరువేరుగా పోటీ చేయటం వలన కాంగ్రెస్ విజయంసాధించిందని ,ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కేవలం పేదవారికి ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చినారని, దాంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొని ఉన్నదని ఆయన తెలిపారు .పెన్షన్లు కూడా గత ప్రభుత్వం ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమయానికి ఇచ్చిందని, రైతు రైతుబంధును ఎప్పుడు బందు చేయలేదని ఆయన వివరించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి త్రివేణి విజయానికి సమిష్టిగా కృషి చేయాలని ఆయనకోరారు .కార్యక్రమంలో మూడు పార్టీల సంబంధించిన మండల నాయకులు, గ్రామ నాయకులు ,కార్యకర్తలు, పోటీ చేసే అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 04,** ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సభను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మినేనిపాలెంలో బి ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి విస్తృత ప్రచారం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :మండలపరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపియం, బీజెపి బలపర్చిన బి ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి కొమ్ము ప్రభు స్థానిక ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా తాను గెలిచిన తర్వాత చేపట్టబోయే అభివృద్ధి,సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ నాయకులు మదార్,దమ్మాలపాటి జగన్మోహన్ రావు, పోటు భిక్షం, నాదెండ్ల వెంకటేష్, గుగ్గిళ్ళ వెంకన్న బీజేపీ నాయకులు గోదా మంగయ్య, సి పి యం వార్డు అభ్యర్థులు మునగాల హన్మంతరావు, కూచిపూడి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పూణెం అరుణకుమారి నామినేషన్



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లోకాకర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ వేడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సామాన్య కుటుంబానికి చెందిన పూణెం అరుణకుమారి ఈరోజు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.
అరుణకుమారి తన భర్త ఇడుపుల సుందరయ్య తో కలిసి పంచాయతీ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. అరుణ కుమారి మాట్లాడుతూ
"గ్రామ అభివృద్ధి కోసం, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాక ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరం. అందుకే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి వచ్చాను" అని అరుణకుమారి తెలిపారు.
గ్రామంలో తాగునీరు, చెరువుల పునరుద్ధరణ, కాలువల శుభ్రత, మహిళల స్వయం ఉపాధి సంఘాలకు మరింత సహాయం వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.
సామాన్య కుటుంబానికి చెందిన మహిళ సర్పంచ్ బరిలో నిలవడం గ్రామంలో విశేష చర్చనీయాంశంగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రుల నామినేషన్లు కూడా పోటీని రసవత్తరంగా మార్చుతున్నాయి.

## సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా నియామకమైన దంతూరి సత్తయ్యకు బార్ అసోసియేషన్ ఘన సన్మానం.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 4.**రామన్నపేట సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా బాధతలు స్వీకరణ
ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష హాజరు
రామన్నపేట అదనపు కోర్టుకి
సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా ఎంపికై బాధ్యతలు చేపట్టిన దంతూరి సత్తయ్య కి రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ. మస్జిద్ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. అనంతరం వారూ మాట్లాడుతూ జ్యుడిషియల్ వ్యవస్థలో నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అవకాశాలు ఉంటాయని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మాతో పాటు కలసి పని చేసిన ఉన్నత హొదాలో వెల్లినందున సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణ రెడ్డి, కంపాటి యాదగిరి, జినుకల ప్రభాకర్, కేమా రామదాసు, ఉయ్యాల హనుమంతు గౌడ్, బర్ల డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, నోముల స్వామి, ఏళ్ల శ్రీశైలం, కూనురు శ్రీనివాస్, ఎండీ. అజిజోద్దిన్, మహిళ న్యాయవాది రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటు వెయ్యండి
## సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ ను, గ్రామ ప్రజలు ఆశీర్వదించండి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 4 ఆత్మకూరు మండల పరిధిలో పోతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ గడపగడప తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం చేశారు.వారు మాట్లాడుతూ అధికారం కాదు అభివృద్ధి ముఖ్యం అని ఓటర్లతో మమేకమై ముచ్చటించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి బిక్షం అమరేందర్ చారి భాస్కర్ రెడ్డి అంజయ్య శ్రీకాంత్ పుష్పలీల సుభద్ర లత లలిత లక్ష్మి రేణుక వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే మా కూటమి మానిఫెస్టో :

జీడీపి కన్వీనర్ గుండు శరత్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,**భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యలే మా కూటమి మానిపెస్టో అని గోండ్వాన దండకారణ్య పార్టీ కన్వీనర్ గుండు శరత్ అన్నారు.
గురువారం నాడు భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణ విజయాన్ని కాంక్షస్తూ జగదీష్ కాలనీ, లంబాడా కాలనీ, అల్లూరి కాలనీ, భూపతిరావు కాలనీ, అశోక్ నగర్ కొత్త కాలనీ, రిక్షకాలనీ, రెవెన్యూ కాలనీ, అయ్యప్ప కాలనీ లలో ఎన్నికల ప్రచారం లో భాగంగా సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణ విస్తృత పర్యటన చేశారు. సర్పంచ్ ఎన్నికల గుర్తు" లేడీ పర్సు 'గుర్తు పై అమూల్యమైన ఓటు వెయ్యగలరని అభ్యర్థి%శీ%చారు. బిఆర్ స్, సీపీఎం, జీడీపి కూటమి పట్ల ప్రజాదరణ ఉంది అన్నారు. మానె రామకృష్ణ వెంట 9వ వార్డు అభ్యర్థి మిడియం నాగమణి,17వ వార్డు అభ్యర్థి కణితి రాధ, 18వ వార్డు అభ్యర్థి తెల్లం కామేశ్వరి, 19వ వార్డు అభ్యర్థి మురలా శిరీష, 12వ వార్డు అభ్యర్థి కోర్స చినబాబు, 10వ వార్డు అభ్యర్థి గుండు ప్రదీప్ కుమార్ నాయకులు చింత అరుణ, సావిత్రి, అన్ను, గోసుల శ్రీనివాస్ యాదవ్, డానియల్, వైవీ రావు, బాల కుమార్, రవి, సాయిరాం పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికలసంఘం నియమ నిబంధనలు పాటించాలి

- అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- ఎ సి పి సాంబరాజు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎన్నికల ప్రవర్తననియమావళి అనుగుణంగా వ్యవహరించాలని చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల స్పెషల్ ఇంచార్జి ఎ సి పి సాంబరాజు,చింతకాని ఎస్.ఐ వీరేందర్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్పంచ్ అభ్యర్థులకు,వార్డు మెంబెర్ గా పోటిచేస్తున్న అభ్యర్థులకు రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని,ర్యాలీలు నిర్వహించాలన్న,ప్రచారానికి మైక్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని,ఓటర్లను బెదిరించినా మద్యం,డబ్బులు,కులాలు,మతాల పేరుతో ప్రలోభాలకు గురిచేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

# పార్టీలకు అతీతంగా నీతివంతమైన పాలన అందిస్తా

- ఆదరించండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంట
- సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నవీన్ రాథోడ్

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపపులు గ్రామపంచాయతీ లో అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభి వృద్ధిలో పరుగులు పెట్టిస్తానని మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ సేవకుడిలా పని చేస్తానని పాపకొల్లు సర్పంచ్ అభ్యర్థిగా నవీన్ రాథోడ్ అన్నారు. గురువారం పాపకొల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పదవికి, గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి తను నామినేషన్ దాఖలు చేశారు ., ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆశీస్సులతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారముతో, 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజా గొంతుకుగా ఎదిగారు . ఈ సందర్భంగా వారికి సర్పంచ్ అభ్యర్థి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నవీన్ రాథోడ్ మాట్లాడుతూ పాపకొల్లు గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు నడిపిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకు రూ.2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, గృహజ్యోతి, పేదలకు సన్న బియ్యం, చీరలు, వడ్డీ లేని రుణాలు, సన్న రకాల ధాన్యానికి బోనస్ వంటి వివిధ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే పాపకొల్లు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామానికి నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని, ప్రజల సమస్యలు రైతుల సమస్యలు యువత కు ఉపాధి కల్పించే విధంగా ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికీ సేవకునిగా పని చేస్తానని పేర్కొన్నారు. మీ అందరికి ఎప్పుడూ ఏం అవసరం వచ్చినా మీకు మీ ఇంటి బిడ్డగా అండగా ఉంటానని గ్రామ ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మీకు అందే విధంగా పని చేస్తానని అన్నారు. తనను ఆశీర్వదించి సేవ చేసే అవకాశం కల్పించండి అంటూ కోరారు.



## నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు
- కత్తెర గుర్తుకు ఓటెయ్యండి మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందాం



సి కె, న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్
ఆత్మకూరు ఎం డిసెంబర్ 4
ఆత్మకూరు మండలంలోని పల్లెపహాడ్ గ్రామ సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గెలిపించాలని.గడప గడపకు తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం చేశారు.వారు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికీ అందజేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు నందిని కలిసిన కిలారు మనోహర్.

- క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపిన మనోహర్.
- మనోహర్ భుజం తట్టి అభినందించిన మల్లు నందిని.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.
చింతకాని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కిలారు మనోహర్ బాబు గురువారం నాడు మధిర క్యాంపు ఆఫీస్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మ దిన సందర్భంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి సంబంధించిన విషయాలు తెలియజేశారు.మల్లు నందిని విక్రమార్క కిలారు మనోహర్ ప్రచారంలో దూసుకు పోతున్న క్రమంలో భుజం తట్టి అభినందించారు.మనోహర్ వెంట ఆడెపు శ్యామ్,మాతంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ నియమ నిబంధన అవగాహన సదస్సు,



డిసెంబర్ 04 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో గురువారం నాడు, రామయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ మరియు చేగుంట పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ చైతన్యకుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎలక్షన్లో అనుసరించాల్సిన ఎలక్షన్ నియమావలి గురించి పోటీ చేస్తున్న అభ్యర్థులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంతసాగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## మీ అమూల్యమైన ఓటు ఉంగరం పైన వేసి గెలిపించండి కాల్వపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా





సర్పంచ్ అభ్యర్థి పన్నాల వనజ సత్తిరెడ్డి

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:ఆత్మకూరు మండల పరిధిలో సింగారం గ్రామ సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పన్నాల వనజ సత్తిరెడ్డి కాల్వపల్లి లో ప్రచారం నిర్వహించారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే కాల్వపల్లి సింగారం గ్రామ మధ్య ఉన్న కల్వర్ట్ వంతెన బ్రిడ్జి నిర్మిస్తానని రోడ్లు మౌలిక వసతులు ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేస్తానని అన్నారు.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జామ యాదయ్య రవీంద్రచారి చంద్రమౌళి డా కిరణ్ ప్రభాకర్ రెడ్డి సంజీవ రెడ్డి సురేందర్ రెడ్డి సత్యనారాయణ వేణు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి అభివృద్ధి చేస్తా

- రహీంఖాన్ పేట సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య గ్రామ ప్రజలు ఆదరించండి ఒక్క అవకాశాన్ని ఇవ్వండి
- కత్తెర గుర్తుకు ఓటు వేయండి గ్రామ ప్రజలు ఆశీర్వదించండి

సి.కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్: ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 4 మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య ఇంటింటికి తిరిగి ఒక హెూటలో పూరీలు చేస్తూ ఓటర్లను ఓటు అడిగారు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గెలిపిస్తే రహీంఖాన్ పేట గ్రామాన్ని



అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికలసంఘం నియమ నిబంధనలు పాటించాలి



అతిక్రమిస్తే చర్యలు తప్పవు

జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎన్నికల ప్రవర్తననియమావళి అనుగుణంగా వ్యవహరించాలని జూలూరుపాడు మండల కేంద్రంలో లో సర్పంచ్ అభ్యర్థులకు,వార్డు మెంబెర్ గా
పోటిచేస్తున్న అభ్యర్థులకు రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని,ర్యాలీలు నిర్వహించాలన్న,ప్రచారానికి మైక్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని,ఓటర్లను బెదిరించినా
మద్యం,డబ్బులు,కులాలు,మతాల పేరుతో ప్రలోభాలకు గురిచేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘన నివాళులర్పిద్దాం

- డిసెంబర్ 6వ తేదీన మహా పరినిర్వాన్ దివాస్
- దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కషాపొగు జాన్

సి.కె న్యూస్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ప్రతి జిల్లాలో ప్రతి మండలంలో అర్పించవలసిందిగా దళిత జర్నలిస్టు ఫోరం కుటుంబ సభ్యులకు ప్రకటనలో తెలియజేసిన దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ దళిత జర్నలిస్టు ఫోరం సెక్రెటరీ డేవిడ్ దళిత జర్నలిస్ట్ ఫోరంతెలంగాణఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన మహా పరినిర్వాన్ దివాస్ ని పురస్కరించుకొని ఆయన మన దేశానికి చేసిన ఆదర్శప్రాయమైన సేవను స్మరించుకుంటూ నివాళులర్పించడం జరుగుతుందని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్క దళిత జర్నలిస్టు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించాలని కోరడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాలని వారు పిలుపునిచ్చారు అంబేద్కర్ అందరికీ సమాన విద్యా ఆరోగ్యం ఉపాధి రక్షణ నివాసం భావ ప్రకటనకు సమన్యాయం రాజ్యాంగంలో పొందపరచిన భారత పితా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారన్నారు సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్ నాలెడ్జిగా గుర్తించారని వారన్నారు ఇటువంటి మహానుభావుని వర్ధంతిని మనం ఘనంగా నిర్వహించాలని వారి సందర్భంగా దళిత జర్నలిస్టులకు పిలుపునివ్వడం జరిగింది.



## మీ ఇంటి ఆడబిడ్డనై ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి గడ్డం ముత్తమ్మ



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్:ఆత్మకూర్(ఎం)డిసెంబర్ 4 ఆత్మకూరు మండలంలోని కూరెళ్ల గ్రామ బీజేపీ సీపీఎం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం ముత్తమ్మ గెలిపించాలని.గడప గడపకు తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం చేశారు.వారు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే కూరెళ్ల గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సీసీ రోడ్లు నూతన స్ట్రీట్ లైట్స్ బీటి రోడ్లు గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి శ్రీహరి రాములు నర్సింహా బిక్షం అశోక్ యాదగిరి రెడ్డి మల్లయ్య మచ్చగిరి మాణికుమార్ నవీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా,

ఆకుల సప్న రమేష్



సి కె న్యూస్ : చేగుంట మండల్ వడియారం గ్రామంలో స్థానిక సంస్థల రిజర్వేషన్ బిసి జనరల్ గా వచ్చినది, ఒక మహిళ సర్పంచ్ గా పోటీ చేస్తున్నది.వడియారం గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి సర్పంచి గెలిపిస్తే వడియారం గ్రామాన్ని అభివృద్ధి చే సేందుకు అహర్నిశలు కృషి చేస్తాను అభ్యర్థి ఆకుల స్వప్న రమేష్ అన్నారు. నేను పిజీ వరకు చదువుకున్నాను. ప్రతి ఒక్కరు తనకు సహకరించి వారి యొక్క అమూల్యమైన ఓటు ను తనకు వేసి గెలిపిస్తే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కి తోడ్పడుతానని వారన్నారు,రాష్ట్ర ప్రభుత్వ నిధులు,కేంద్రం నుంచి వచ్చే నిధులు దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి వినియోగిస్తాను అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క పతకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తానన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాను అని అన్నారు. గ్రామ ప్రజలు తనను భారీ మెజార్టీతో సర్పంచిగా గెలిపించాలని వారు కోరారు.

## జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి పర్యవేక్షణలో బియ్యం లారీ పట్టుకున్న చంద్రుగొండ పోలీసులు



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై గట్టి నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో భారీ స్థాయిలో రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తుండగా చంద్రుగొండ పోలీసు వారు పట్టుకున్నారు. చంద్రుగొండ పోలీసు వారు వాహన తనిఖీలలో భాగంగా తనిఖీ చేస్తుండగా గూడ్స్ క్యారియర్ లారీని ఆపి తనిఖీ చేయగా, అందులో ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన 280 క్వింటాళ్లు రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. బియ్యం విలువ రూ. 5,60,000/-.
వాహన డ్రైవర్ అరుణ్ కుమార్ రాజ్‌బార్ విచారణలో, రేషన్ బియ్యాన్ని తక్కువ ధరలకు ఆంధ్ర మరియు తదితర ప్రాంతాలలో కొనుగోలు చేసి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు అధిక ధరలకు అమ్మే అక్రమ వ్యవస్థలో తాము భాగస్వాములమని, ఇందులో లారీ యొక్క యజమాని మరియు మరికొందరు వ్యక్తులు కూడా ఉన్నారని పోలీసులకు ఒప్పుకున్నాడు.
పోలీసులు అశోక్ లేలాండ్ లారీ %జ+ 17 ఖ% 8355, 280 క్వింటాళ్ల రేషన్ బియ్యం మరియు మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి ఈరోజు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు.
ఈ ఆపరేషన్ మొత్తం కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ మార్గదర్శకత్వంలో మరియు జూలూరుపాడు సి.ఐ శ్రీలక్ష్మి పర్యవేక్షణలో చంద్రుగొండ పోలీస్ వారు సమర్థవంతంగా నిర్వహించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ మరియు విక్రయానికి సంబంధించి ఎటువంటి వ్యక్తులైనా కఠిన చర్యలను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

## నామినేషన్ జోరు....



శ్రీరంగాపూర్ డిసెంబర్ /4 (సి కే న్యూస్)శ్రీరంగాపురం మండలం జనంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఈరపాగ రాముడు తండ్రి బుచ్చన్న,నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని రాముడుని బలపరచడం జరిగింది.

## వెంగన్నపాలెం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మందేరికల సాహితి నామినేషన్



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్తు హతి రామ్ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంవెంగన్నపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ వేడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సామాన్య కుటుంబానికి చెందిన మందేరికల సాహితి ఈరోజు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

సాహితీ తన భర్త సాయి కుమార్ తో తో కలిసి పంచాయతీ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు.మందేరికల సాహితి మాట్లాడుతూ

“గ్రామ అభివృద్ధి కోసం, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాక ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరం. అందుకే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి వచ్చాను” అని సాహితి తెలిపారు.

గ్రామంలో తాగునీరు, చెరువుల పునరుద్ధరణ, కాలువల శుభ్రత, మహిళల స్వయం ఉపాధి సంఘాలకు మరింత సహాయం వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

సామాన్య కుటుంబానికి చెందిన మహిళ సర్పంచ్ బరిలో నిలవడం గ్రామంలో విశేష చర్చనీయాంశంగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రుల నామినేషన్లు కూడా పోటీని రసవత్తరంగా మార్చుతున్నాయి.

## కత్తెర గుర్తుకు ఓటేసి స్రవంతి హరిబాబు లను ఆశీర్వదించండి సర్పంచ్ గా గెలిపించండి

● బత్తిని ఉప్పలయ్య గౌడ్ ఓబీసీ మండల అధ్యక్షులు



సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 04

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంలోని పల్లెపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుగూరి స్రవంతి హరిబాబు లకు పల్లెపహాడ్ గ్రామ పంచాయతీ ఓటర్లు తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి ఆశీర్వదించి గెలిపించాలని కాంగ్రెస్ ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సహకారంతో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సుగూరి స్రవంతి హరిబాబు లను ఆశీర్వదించి గెలిపిస్తే వారు పల్లెపహాడ్ గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శిథిలావస్థలో ఉన్న శివాలయం పునఃర్ నిర్మాణం, ఆత్మకూరు నుండి పల్లెపహాడ్ వరకు డబుల్ రోడ్డు, గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సీసీ రోడ్లు, నూతన స్ట్రీట్ లైట్స్, పెద్ద వాగు పై చెక్ డ్యాం, పల్లెపహాడ్ నుండి మైసమ్మ గుండ్ల వరకు బీటి రోడ్డు, పల్లెపహాడ్ నుండి తేర్యాల కు వయా హరిచంద్రు బాయి నుండి బీటి రోడ్డు ఏర్పాటు , తొలి విడతలో ఇప్పటికే 25 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి కాగా రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు వారి సహకారంతో చెప్పాడతామని అన్నారు.

## మద్యపానము పొగ తాగడం పై అవగాహన సదస్సు %ూూఎ% పంచ గామా




డిసెంబర్ (04) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.

పొగతాగడం మరియు మద్యపానం పై అవగాహన కల్పిస్తూ నారాయణఖేడ్ లో పోలీస్ స్టేషన్ నుండి ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది పట్టణంలో ఉన్నటువంటి ప్రజల దగ్గరికి వెళ్లి విద్యార్థిని విద్యార్థులు మద్యపానం పై మరియు పొగ తాగడం వల్ల జరిగే అనర్థాల విషయం పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ శ్రీశైలంసార్ మరియు సిద్ది సరస్వతి విద్యాలయ పంచగమా పాఠశాల కరస్పాండెంట్ పట్లోల విఠల్ సార్ గారు మరియు ప్రధానోపాధ్యాయులు పట్లోల సౌమ్య గారు మరియు ఉపాధ్యాయ బృందం .పి. ఈ. టీ ఎస్ .సురేష్ రావు పాల్గొనడం జరిగింది

## మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి గెలిపించండి ఆత్మకూరు ప్రగతి పథంలో నడిపిస్తా

● మీ జన్నాయి కోడె స్వప్న నాగేష్ హామీ ఇస్తున్న నెరవేరుస్తా

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

ఆత్మకూర్ గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, గ్రామ ఆడపడుచులకు నా హృదయపూర్వక నమస్కారాలు%ౌ మేము ఆత్మకూర్ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో 9వ %ఢ% 10వ వార్డుల్లో చేసిన అభివృద్ధి పనులు, అలాగే మీ ఆశీర్వాదంతో చేసిన మరియు చేయబోయే ప్రధాన కార్యక్రమాలు మీ ముందుకు%ౌ

9వ వార్డులో చేసిన అభివృద్ధి పనులులి

కొండపల్లి సాయిలు ఇంటి నుండి యాస దయాకర్ రెడ్డి ఇంటి వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

కొండపల్లి శ్రీను ఇంటి నుండి గడ్డం బొందయ్య ఇంటి వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

కొండపల్లి వారి కాలనీలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

గంధమల్ల ముత్తయ్య ఇంటి నుండి కోరే శ్రీశైలం ఇంటి వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

తవిటి రఘుపతి ఇంటి నుండి పరకాల నర్సయ్య ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణం

దంతురి భిక్షపతి ఇంటి నుండి బండారి కనకయ్య ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణం

నల్ల నర్సయ్య ఇంటి నుండి వనం భారతమ్మ ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణం

కొండపల్లి సాయిలు ఇంటి నుండి యాస దయాకర్ రెడ్డి ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణం

గంగారాపు భిక్షపతి, ఆరె నరేష్, కొండపల్లి స్వప్నలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

అర్హులందరికీ రేషన్ కార్డులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాల అందజేత

75 ఇండ్లకు ‘0’ కరెంట్ బిల్లు

9వ వార్డులో మళ్లీ ఆశీర్వదించిన తరువాత చేయబోయే పనులులి

ఈధమ్మ గుడి నుండి సగ్గు శంకరయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం

కందడి మల్లయ్య ఇంటి నుండి దంతురి భిక్షపతి ఇంటి వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

రెండో విడత 101 ఇందిరమ్మ ఇళ్లలో మిగిలిన అర్హులందరికీ ఇళ్లు

అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాల పూర్తిస్థాయి ప్రయోజనం అందేలా చర్యలు

10వ వార్డులో చేసిన అభివృద్ధి పనులులి

జెట్ట యాదగిరి ఇంటి నుండి రాచమల్ల జగన్ ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణం

గాజుల వలి ఇంటి నుండి పైళ్ల దామోదర్ రెడ్డి ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణం

రాంనగర్ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ, %ూూబె% కార్డుల పంపిణీ

గ్రామ పంచాయతీ నర్సరీ ఏర్పాటు

కొమ్మరాజుల బుచ్చమ్మ ఇంటి నుండి పరకాల నారాయణ ఇంటి వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

వరికుప్పల వెంకన్న ఇంటి నుండి బొబ్బల నర్సిరెడ్డి ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణం

తవిటి దశరథ ఇంటి నుండి దిగోజు నరసింహ చారి ఇంటి వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

ప్రభుత్వ హాస్పిటల్‌లో అదనపు గది నిర్మాణం

దిగోజు సురేంద్ర చారి, జట్ట శ్రీనివాస్‌లకు ఇందిరమ్మ ఇళ్లు

అర్హులందరికీ రేషన్ కార్డులు %ఢ% సంక్షేమ పథకాల ప్రయోజనాలు

70 ఇండ్లకు ‘0’ కరెంట్ బిల్లు

మళ్లీ ఆశీర్వదించిన తరువాత 10వ వార్డులో చేయబోయే పనులులి

కోరే లక్ష్మణ్ ఇంటి వద్ద నూతన హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

చెరుకు రాములు ఇంటి నుండి ఎండీ ఫరూక్ ఇంటి వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

రాచమల్ల సత్తయ్య ఇంటి నుండి జెట్ట యాదగిరి ఇంటి వరకూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

రెండో విడత 101 ఇందిరమ్మ ఇళ్లలో మిగిలిన అర్హులందరికీ ఇళ్లు

అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాల పూర్తిస్థాయి ప్రయోజనం అందేలా చర్యలు

ఇట్లు,
మీ జన్నాయికోడె స్వప్న %-% నగేశ్
%జూ×, జూవీ, ఒజూ% బలపర్చిన కాంగ్రెస్ పార్టీ
సర్పంచ్ అభ్యర్థి %-% ఆత్మకూర్









## సర్పంచ్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి, సి ఐ వెంకట్ రాజా గౌడ్



డిసెంబర్ 04 (సీ కే న్యూస్) చేగుంట :రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతసాగర్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ రాజా గౌడ్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల లో ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని, ఎవరైనా ఓటర్లకు మభ్య పెట్టడం, మద్యం, డబ్బు పంపిణీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వాట్సప్ గ్రూపులలో, సోషల్ మీడియాలో ప్రజలకు రెచ్చగొట్టే ప్రసంగాలు, పెట్టిన సంబంధిత గ్రూప్ అడ్మిన్, పెట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఎన్నికల సమయంలో కేసులలో ప్రజలు చిక్కుకుంటే భవిష్యత్తు లో, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, అనవసర భావోద్వేగాలకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు,. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికై ఉంగరం గుర్తు పై ఓటేసి గెలిపించండి



-సర్పంచ్ అభ్యర్థి ఎర్ర లింగారెడ్డి

సి, కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 04 యాదాద్రి భువనగిరి జిల్లా

ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎర్ర లింగారెడ్డి గడపగడప తిరుగుతూ ప్రచారం చేశారు.ఉంగరం గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని ఊరు అభివృద్ధి నాకు అప్పచెప్పండి అంటూ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లగా పోటీ చేసే అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ విద్యార్థి నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో డిసెంబర్ 21 వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

1.యాక్సిడెంట్ కేసులు
2.సివిల్ కేసులు
3.చీటింగ్ కేసులు
4.చిట్ ఫండ్ కేసులు
5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు
6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు
7.చిన్నచిన్న దొంగతనం కేసులు
8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
9. కుటుంబ తగాదాలు
10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు
12. కొట్టుకున్న కేసులు
13. సైబర్ క్రైమ్ కేసులు
14. చెక్ బౌన్స్ కేసులు

ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## నందిని అమ్మ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన

టిపిసిసి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్‌లి



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంతెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీమతి మల్లు నందిని విక్రమార్క గారి పుట్టినరోజు వేడుకలను ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామం నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి, అమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాణోత్ సక్రు నాయక్, ధర్మరాజుల సత్యనారాయణ,భుక్యా అమృనాయక్, అజ్మీర రాంబాబు, సునావత్ మోహన్ నాయక్, పోగుల శీను, బాదావత్ రమేష్, ధర్మరాజుల పుల్లయ్య,బాదావత్ అశోక్,భుక్యా సేవా మరియు తదితరులు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుపైన ఓటేసి అమ్మని గెలిపించండి అభివృద్ధి చేసే భాగ్యం కలిపించండి-నోముల రాజ



సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:యాదాద్రి భువనగిరి జిల్లా

ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో సీపీఎం పార్టీ బలపర్చిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ గెలుపు కోసం వారి కుమారుడు నోముల రాజు,కుమార్తెలు మంజుల, పద్మ,శ్రీలత లు ఇంటిటా తిరుగుతూ తల్లీ గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. అనంతరం రాజు మాట్లాడుతూ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కత్తెర గుర్తుపై ఓటేసి అమ్మని గెలిపించండి అభివృద్ధి బాధ్యత మేము తీసుకుంటాం ముందు ముందు దుర్గమ్మ బొడ్రాయి పండుగలు ,లైబ్రరీ ఏర్పాటు,పాఠశాలలో వసతులు,యువత కు వాలీబాల్ ,క్రికెట్ కిట్లు వంటి ప్రోత్సాహకాలు అందిస్తామని కత్తెర గుర్తు పై ఓటేసి గెలిపించే బాధ్యత మీది గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది అన్నారు. అలాగే పోటీచేసే వార్డు సభ్యులను కూడ గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల అభ్యర్థులు స్వామి,నవ్య,అరుణ,మత్యగిరి, నరేష్,నగేష్,ఆనంద్,మహేష్,ఉదేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపహాడ్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనా చిన్నం బీరప్ప



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 4 ఉప్పలపహాడ్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్న బీరప్ప ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ప్రభుత్వం నుండి పదిహేను లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కోసం వచ్చాయి వాటిని గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తానని అన్నారు.అనంతరం ఉప సర్పంచ్ గా సరోజా లక్ష్మి ని ఎన్నుకున్నారు వార్డు సభ్యులుగా పావని అయోధ్య పరమేష్ స్వప్న నర్సింహా సునీత శ్రీనివాస్ రెడ్డిలను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు మహా సభలకు ఛలో విశాఖ విజయవంతం చేయండి

**నక్కపల్లి, సీ కే న్యూస్ డిసెంబర్ 04 :** విశాఖపట్నం లో జరిగే 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి మానబాల రాజేష్ పిలుపునిచ్చారు. సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు ఈ నెల 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను నక్కపల్లి సిఐటియు కార్యాలయం వద్ద గురువారం సి ఐ టి యు సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మనబాల రాజేష్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి విశాఖపట్నంలో ఈ మహాసభలు చారిత్రాత్మకంగా జరుగుతున్నాయని, ఈ మహాసభలకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశంలో కార్మిక సమస్యల పైన నిత్యం అలుపెరుగని పోరాటాలు, కార్మిక సమస్యలపై పోరాడుతున్న కార్మికులకు అండదండగా సిఐటియు నిలుస్తుందని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేస్తూ




కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందన్నారు.విశాఖ లో జరిగే ఈ మహాసభలకు చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. స్టీల్ ప్లాంట్, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో పెద్ద ఎత్తున చర్చ జరగబోతోందని అన్నారు. కార్మిక వర్గం అంతా ఈ మహాసభలు జయప్రదం చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఇసరపు నాగేశ్వరరావు, బర్నికాన రాము, గునుపల్లి సింహాద్రి, చొప్పా శ్రీనుదుర్గ, కొర్ర సంతోష్, రాజు ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం 3.0 కి పాఠశాల లు సిద్ధం






**నక్కపల్లి, సీ కే న్యూస్ , డిసెంబర్ 04:**తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం 3.0 కి మండలంలో పాఠశాలలు సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖాధికారి కె నరేష్ గురువారం తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి పాఠశాలల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 76ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు స్థానిక గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఈ సమావేశాలు జరుగనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకూ జరుగుతుందన్నారు.
దాతలు,తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు ,ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రవర్తన, తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ కిట్లు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులచే సృజనాత్మకంగా తయారు చేయించిన వివిధ ప్రదర్శనలు ఉంటాయన్నారు. వీటన్నిటిని తల్లిదండ్రులు తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పదవ తరగతిలో వందరోజుల ప్రణాళికలపై తల్లిదండ్రులకు వివరించనున్నారని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు, దాతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులుతో కలిసి భోజనం చేస్తారన్నారు .ఈ సమావేశాల కోసం అన్నిపాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

# అనకాపల్లి,అచ్యుతాపురం రోడ్డు నిర్మాణం పై అధికారులతో సమీక్ష




**అచ్యుతాపురం, సీ కే న్యూస్ డిసెంబర్ 04:** మండలంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు నిర్మాణం పై ఆర్ అండ్ బి సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. అవసరమైతే మ్యాన్ పవర్ ని పెంచి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించు కోవాలన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగ అధికారులతో రొడ్డుకు సంబంధించిన కల్వర్టు పనుల పై ఆరా తీశారు. తదుపరి సమావేశానికి డిజిటల్ గా రోడ్డు నిర్మాణ పనులు, మొత్తం రోడ్డు ఏ విధంగా ఉండబోతోందనేది చూపించే విధంగా టెక్నాలజీని ఉపయోగించి తయారు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకూ ప్రతీ రోజూ అధికారులు చేయాలనుకున్న పనులకు సంభందించిన పనుల పై ముందు రోజే నివేదిక తయారు చేసుకోవాలని సూచించారు. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రతీ సర్కిల్ పరిధిలో కూడా నేర నియంత్రణ, ప్రమాదాల నివారణలపై ప్రణాళికలు రూపొందించు కోవాలని తెలిపారు. ప్రస్తుతం అచ్యుతాపురంలో అండర్ గ్రౌండ్ ఎలాక్ట్రికల్ లైన్ పనులు ఎంతవరకు పూర్తయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నియోజకవర్గంలో రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
డి ఆర్ ల విషయంలో ఎప్పటి కప్పుడు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి, ఎంత వీలుంటే అంత వేగంగా వాటిని పూర్తి చేసి, భూములిచ్చిన వారికి అందజేయలన్నారు. అలాగే ప్రజలకు అవసరమైన రెవెన్యూ సంబంధిత పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# భూ సార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల వినియోగం పై శిక్షణ కార్యక్రమం

**కసింకోట, సీ కే న్యూస్ డిసెంబర్ 04:** మండలం, తాళ్లపాలెం గ్రామంలో, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ), వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూ సార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి. రామకృష్ణ మాట్లాడుతూ భూ సార పరీక్ష ఆధారంగా ఎరువుల యాజమాన్యం పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అదే విధంగా భూ సార పరీక్ష చేయించు కోవడం వలన నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ఎరువులు ఏ విధంగా వేయాలో తెలుస్తుంది అన్నారు. అదే విధంగా భూ సార పరీక్ష ఫలితాల ఆధారంగా భూ మిలో పోషకాలు విలువ తెలుస్తుంది అన్నారు. ఈ భూ సార పరీక్ష ఫలితాల ఆధారంగా పశువులు గెత్తం, పచ్చిరొట్ట ఎరువులు వంటి ఎరువులు ఏ విధముగా ఎయ్యాలో తెలిపారు. భూ సార పరీక్ష చేయించు కోవడం వలన భూములో ఉన్న పోషకాలు విలువలు తెలిస్తాయని తెలిపారు. మనిషికి రక్త పరీక్ష ఎంత అవసరమో భూ మికి భూ సార పరీక్ష అంతా అవసరమని తెలిపారు. భూ సార పరీక్ష ఆధారంగా ఎరువులు సమపాళ్లలో వేసుకోవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్క రైతు కూడా భూ సార పరీక్ష చేయించు కోవాలని తెలిపారు. భూ సార పరీక్ష ప్రతి రైతు, రైతు సేవా కేంద్రంలో గ్గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా
రైతు లు తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించి, వాటి ఫలితాలకు అనుగుణంగా ఎరువుల యా జమాన్యం చేపడితే మేలైన దిగుబడులు పొంద వచ్చని తెలిపారు. అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రీ సత్యనారాయణ మాట్లాడుతూ భూ సార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేయడం చాలా మంచిదని రైతు సోదరులకు తెలిపారు. రైతులందరూ కూడా భూ సార పరీక్ష తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. తాళ్లపాలెం గ్రామ ఉద్య వన సహాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం పంట కోతలు పూర్తయిన వెంటనే భూ సార పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. భూ సార పరీక్ష ఉపయోగాలు గురించి కూడా రైతులకు వివరించారు, వ్యవసాయ శాఖ ద్వారా మినుములు, పెసలు సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుందని మీ సమీప రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,**
కొత్తగూడెం మండలం అని శెట్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు.హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యాలని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు నందినికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పుట్టినరోజు సందర్భంగా మధిర క్యాంపు కార్యాలయంలో మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాగి బాలస్వామి, ప్రధాన కార్యదర్శి చేకూరి వినోద్, గౌరవ సలహాదారులు మిరియాల శ్రీనివాసరావు సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్, ప్రచార కార్యదర్శులు గణేష్, కటికల శ్యామ్ తదితరులు మల్లు నందినికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా బాలస్వామి వినోద్ మల్లు నందిని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతూ రాజకీయంగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా మల్ల నందిని జన్మదిన వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి**
చింతకాని గ్రామ సర్పంచ్ అభ్యర్థి కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో మల్ల నందిని జన్మదిన వేడుకలు గ్రామంలో ఎంతో ఆనందోత్సాహాలతో నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా మనోహర్ బాబు మాట్లాడుతూ
మల్ల నందిని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి. వారి ఆశీస్సులు మాన గ్రామానికి శక్తి, నాకు ప్రేరణ. వారి మార్గదర్శకత్వంలో చింతకాని గ్రామ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తాను" అని తెలిపారు.
అలాగే గ్రామ ప్రజలు అందరూ తమకు ఇచ్చిన ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు కొనసాగించాలని కోరుతూ
"మీ అందరి తోడ్పాటుతోనే నేను ప్రజాసేవలో ముందుకు సాగగలను. రాబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి, అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను" అని మనోహర్ బాబు అభ్యర్థించారు.
వేడుకలలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమన్వయమే.. విజయానికి కీలకం



కార్పొరేట్ సంస్థల్లో చేరిన యువ ఉద్యోగులు జూనియర్స్, సీనియర్స్, ఇతర విభాగాలలో ఉండే వారిని సమన్వయం చేసుకోవడం ఎంతో ముఖ్యం. భిన్న వ్యక్తిత్వాలు, మనస్తత్వాలున్న వారితో పనిచేస్తున్నప్పుడు ఏదో ఒక సందర్భంలో అక్కడి అంతర్గత రాజకీయాల ప్రభావానికి గురికాక తప్పదు. యువ ఉద్యోగులు 'పని చేసుకుపోతుంటే సరిపోతుంది కదా' అనుకుంటారు. కానీ సంస్థల్లో మిత్రులు, ప్రత్యర్థులు, తటస్థులను గుర్తించి వారి మధ్య సమతుల్యత పాటిస్తూ పని సంస్కృతిని అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఇలాచేస్తేనే ఉద్యోగంలో విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు వీలవుతుంది. లిఖించని నియమాలతో కార్పొరేట్ రాజకీయాలు నడుస్తుంటాయి. వీటిని ఆకళింపు చేసుకోవడం ద్వారా విజయావకాశాలను మెరుగుపరుచుకోవచ్చు.

మిత్రులతో ఇలా...

రమేష్ ఒక సాఫ్ట్‌వేర్ డెవలపింగ్ సంస్థలో ట్రెయినీగా చేరాడు. విద్యార్థిగా కోడింగ్‌లో కొన్ని ప్రాజెక్టులు సమన్వయం చేసినట్లు ఇంటర్వ్యూలో చెప్పాడు. దీంతో ఒక క్లిష్టమైన కోడింగ్ ప్రాజెక్ట్‌లో అతడికి పని కేటాయించారు. అక్కడ రమేష్‌కు ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. ఒక దశలో ప్రాజెక్ట్ విఫలం అవుతుందని ఆవేదనకూ గురయ్యాడు. పురోగతి గురించి సీనియర్ ఇంజినీర్ సమాచారం కోరినప్పుడు తన పరిస్థితి వివరించి అతడు ఆవేదన చెందాడు. తన సామర్థ్యానికి ఇది చాలా చిన్న సమస్యగా భావించిన అతడు ఈ ప్రాజెక్టు చేస్తున్నప్పుడు సహోద్యోగుల నుంచి ఎదురయ్యే ప్రతిబంధకాలను ఊహించలేదు. ఈ పని సులభంగా చేయగలననుకున్నాడు. సమస్యను అర్థం చేసుకున్న సీనియర్ ఇంజినీర్ ప్రకాష్ ఇతర సభ్యులతో ఎదురయ్యే ఇబ్బందులను రమేష్‌కు వివరించి, బృందంతో ఎలా మెలగాలో తెలిపాడు. సహోద్యోగులను బృంద సభ్యులుగానే కాకుండా మిత్రులుగా భావించి సహాయం తీసుకుంటే వృత్తిలో వేగంగా ఎదగగలమని, కార్పొరేట్ విజయానికి ఇతరుల సహకారం శక్తిమంతమైన ఆయుధమని ఈ సంఘటనతో రమేష్ అర్థం చేసుకున్నాడు. ఎంతటి విషయ పరిజ్ఞానం ఉన్నప్పటికీ ఇతరులతో మమేకం కావాలని తెలుసుకోవడంతో అతడు ప్రకాష్‌కు మంచి స్నేహితుడయ్యాడు.

**ప్రత్యర్థులు**

ఒక మార్కెటింగ్ సంస్థలో సేల్స్ బృందంలో చేరిన స్వప్న టీమ్ లీడర్ కావాలన్న దృఢ సంకల్పంతో పని చేస్తోంది. తనలాగే ప్రయత్నిస్తున్న ఉదయ్ స్వప్న తనకు పోటీగా ఉందని భావించాడు. ఆమె చేసే ప్రతి పనిలోనూ ఆటంకాలు కలిగిస్తూ, ఆమెకు లీడర్ అయ్యే లక్షణాలు లేవన్న అభిప్రాయం కలిగించి, ఆమె సరైన అభ్యర్థి కాదనేలా చేయాలనుకున్నాడు. చివరకు యాజమాన్యం స్వప్ననే టీమ్ లీడర్‌గా పదోన్నతి కల్పించింది. దీంతో ఉదయ్‌కు నిరాశే మిగిలింది. ఎన్ని పొరపాట్లు చూపినప్పటికీ యాజమాన్యం స్వప్నను ఎలా ప్రమోట్ చేసిందో అర్థం చేసుకోలేకపోయాడు. అయితే అతడు సృష్టించిన ప్రతి అవరోధాన్ని స్వప్న సలహాగా తీసుకుంది. తనను తాను సరి చేసుకుంటూ, ప్రాజెక్టును మెరుగ్గా తయారు చేసుకుంది. దాన్ని క్లయింట్‌కు అందించే సమయానికి ఎలాంటి లోపాలూ లేని ఒక మంచి ప్రాజెక్టుగా రూపొందించింది. దీంతో ఆమె ప్రతిభను సంస్థ గుర్తించి, పదోన్నతి కల్పించింది. ప్రతిచోటా ప్రత్యర్థులు ఉంటారు. అయితే వారిని గుర్తించి, వాళ్లు చేసిన వ్యాఖ్యలు, విమర్శలు, సవాళ్లను సలహాలుగా తీసుకుని, తనను తాను సరి చేసుకుంటే విజయం సాధించవచ్చు.

**తటస్థులు**

కొన్ని సవాళ్లతో కూడిన అంశాలను చర్చించే క్రమంలో ఉద్యోగుల మధ్య అభిప్రాయ భేదాలు రావడం సాధారణమే. యువ ఉద్యోగుల్లో సహజమైన వాద ప్రతివాదనలు, విజయం సాధించాలన్న తపన సంఘర్షణలకు మూల కారణమవుతాయి. రవి ఒక బహుళ జాతి సంస్థలో ట్రెయినీగా చేరాడు. బృందంలో సీనియర్ ఉద్యోగులుగా ఉన్న రాము, రాజేష్‌లు ప్రతి అంశంలోను ఏదోలా సమస్య సృష్టించి ఘర్షణ పడేవారు. ఎవరికి వారు రవిని తమ వాదనకు మద్దతుగా మాట్లాడించే ప్రయత్నం చేసేవారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకున్న అతడు ఇద్దరికీ సమాన దూరం పాటిస్తూ, సమయస్ఫూర్తితో వారిని బ్యాలెన్స్ చేస్తూ, సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించేవాడు. ఒక క్లయింట్‌ను సంస్థకు పరిచయం చేసే క్రమంలో వారిద్దరూ పోటీపడ్డారు. సరైన సమయంలో రవి చొరవ తీసుకుని.. రాజేష్ తన సత్సంబంధాలతో క్లయింట్‌ను సంపాదించినట్లు, రాము ధరకు సంబంధించిన సవాళ్ళను అధిగమించినట్లు ఇద్దరికీ ఆమోదయోగ్యమైన వాతావరణాన్ని సృష్టించాడు. దీంతో వాళ్లు సంస్థకు ఒక విలువైన కస్టమర్‌ను తీసుకువచ్చేలా చేశాడు. రవిలో విభేదాలను పరిష్కరించగల సామర్థ్యం గమనించిన యాజమాన్యం అతడిని టీమ్ లీడర్‌గా ప్రమోట్ చేసింది.

కార్పొరేట్ సంస్థల్లో చేరాలని ఆశించే యువ ఉద్యోగార్థులు ప్రతి కార్యాలయంలోనూ అదృశ్య రాజకీయాలు ఉంటాయని అర్థం చేసుకోవాలి. వీటిని ఎవరూ చెప్పరు, పుస్తకాల్లో రాసి ఉండవు. కానీ అవి ప్రతి చోటా ఉంటాయి. వీటిని అర్థం చేసుకున్నవారే విజయం సాధించగలరు. మనం ఎవరికి అనుకూలంగా ఉండాలన్నది ముఖ్యం కాదు. రాజకీయాలకు అతీతంగా ఎలా ప్రవర్తిస్తే కెరియర్‌లో విజయవంతంగా ముందుకు సాగగలమన్న కోణంలో ఆలోచించాలి. ఇలాంటి ఉద్యోగులే సంస్థల్లో మంచి ఫలితాలను సాధించగలరని గుర్తుంచుకోవాలి.

## పసుపు ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు, కాలేయం దెబ్బతింటాయా?



భారతీయ వంటకాలు, ఆయుర్వేద వైద్యంలో పసుపును ఒక ముఖ్యమైన మసాలా దినుసు. అలాగే ఔషధంగా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ఈ సుగంధ ద్రవ్యం అనేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పసుపులో అత్యంత శక్తివంతమైనది. ఇది రోగనిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. అందుకే గాయం తర్వాత పసుపు పాలు తాగడం మంచిది. అయితే, అధికంగా తీసుకుంటే, పసుపు కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. పసుపులో ఆక్సలేట్లు ఉంటాయి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే మూత్రంలో ఆక్సలేట్ పరిమాణం పెరుగుతుంది. ఇది కాల్షియం ఆక్సలేట్ మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. గతంలో మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. మరొక నివేదిక ప్రకారం.. ఇతర మందులు లేదా అనారోగ్యాలతో పాటు పసుపు లేదా కర్కుమిన్ సప్లిమెంట్లను అధిక మోతాదులో తీసుకోవడం వల్ల కూడా కొంతమందిలో ఆక్సలేట్ నెఫ్రోపతి (మూత్రపిండాల నష్టం) కేసులు వస్తున్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. సాధారణ ఆహారంలో పసుపు సాధారణంగా సురక్షితమైనదని, కొన్నిసార్లు కాలేయ వాపుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని గుర్తించింది. అయితే ఇటీవలి సంవత్సరాలలో ప్రజలు అధిక మోతాదులో పసుపు లేదా కర్కుమిన్ సప్లిమెంట్లను తీసుకోవడం ప్రారంభించారు. తీవ్రమైన ఔషధ-ప్రేరిత కాలేయ గాయం, కాలేయ వైఫల్యం, కొన్నిసార్లు హెపాటో-మూత్రపిండ సిండ్రోమ్ 1-4 నెలల్లో గమనించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. పసుపులో పైపెరిన్ (నల్ల మిరియాలు సారం) ఉన్నప్పుడు ఈ సమస్యలు తీవ్రమవుతాయి. ఇది శోషణను గణనీయంగా పెంచుతుంది. తీవ్రమైన మూత్రపిండ/కాలేయ వ్యాధి లేకపోతే వంటలో రోజుకు సగం లేదా ఒక టీస్పూన్ పసుపు (సుమారు 2-3 గ్రా) తీసుకోవడం సాధారణంగా సురక్షితమేనంటోంది. ఇప్పటికే మూత్రపిండాల వ్యాధి, మూత్రపిండాల్లో రాళ్లు, కాలేయ వ్యాధి (కొవ్వు కాలేయం, హెపటైటిస్, మొదలైనవి), పిత్తాశయ రాళ్లు ఉన్నవారు లేదా రక్తాన్ని పలుచబరిచే మందులు, రోగనిరోధక శక్తిని తగ్గించే మందులు, టాక్రోలిమస్ మొదలైనవి తీసుకుంటున్నవారు వైద్యుడిని సంప్రదించకుండా సూచించిన మోతాదుకు మించి పసుపు తీసుకోకూడదని చెబుతోంది. పసుపు/కర్కుమిన్ సప్లిమెంట్లను తీసుకున్న తర్వాత కామెర్లు, ముదురు రంగు మూత్రం, తీవ్రమైన అలసట, కుడి పొత్తికడుపు పైభాగంలో నొప్పి లేదా ఆకస్మిక మూత్రపిండాల సమస్యలు వంటి లక్షణాలను మీరు ఎదుర్కొంటే మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తోంది.

## ఒక్కో రోజు పళ్లు తోముకోకపోతే ఇంత డేంజరా



పళ్లు తోముకోకపోవడం కేవలం దంత సమస్యలే కాదు..ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నోటిలోని బ్యాక్టీరియా గుండె జబ్బులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతుంది. రోజుకు ఒక్కసారి పళ్లు తోముకోకపోవడం కూడా ప్రమాదకరం. మీ మొత్తం శరీర ఆరోగ్యం కోసం రోజూ రెండుసార్లు బ్రష్ చేయడం తప్పనిసరి. చలికాలంలో చల్లటి నీళ్లకు భయపడి చాలా మంది పళ్లు తోముకోవడానికి బద్ధకిస్తారు. ఒక రోజు తోముకోకపోతే ఏమవుతుందిలే అని అనుకుంటారు. కానీ ఈ చిన్న అలవాటు ప్రాణాపాయానికి కూడా దారితీసే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు, అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రకారం.. మీరు తిన్న 20 నిమిషాల్లోనే నోటిలోని బ్యాక్టీరియా చక్కెర, స్టార్చ్‌ను ఆమ్లంగా మారుస్తుంది. ఈ ఆమ్లం దంతాల బయటి పొర అయిన ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. తిన్న 4-6 గంటల తర్వాత దంతాలపై ప్లేక్ అనే జిగట పొర ఏర్పడటం మొదలవుతుంది. 12 గంటల తర్వాత ఈ ప్లేక్ గట్టిపడి టార్టార్‌గా మారుతుంది. 24 గంటల తర్వాత చిగుళ్ళు ఉబ్బడం, రక్తస్రావం కావడం, నోటి నుండి దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఎయిమ్స్‌కి చెందిన దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీరు ఒక రోజు పళ్లు తోముకోకపోతే మీ నోటిలో ఒక మిలియన్ బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. పళ్లు తోముకోకుండా ఈ అలవాటును కొనసాగించడం అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు, చివరికి మరణానికి కూడా దారితీయవచ్చు.

మరణ ప్రమాదం పెరుగుదల: లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. రోజూ పళ్లు తోముకోని వ్యక్తులకు మరణ ప్రమాదం 25 శాతం పెరుగుతుంది. గుండె జబ్బుల ముప్పు: మీరు ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే మీ గుండె జబ్బుల ప్రమాదం మూడు రెట్లు పెరుగుతుంది. నోటిలోని బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి ధమనులలో వాపును కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలకు దారితీస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు: ఇదే బ్యాక్టీరియా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, న్యుమోనియాకు కూడా కారణమవుతుంది. నోటి క్యాన్సర్: పొగాకు వాడకపోయినా, పళ్లు తోముకోని వారికి నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దంత క్షయం: ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే దంతాలు పూర్తిగా కుళ్ళిపోయి, కుహరాలు, చీము, విపరీతమైన నొప్పికి దారితీస్తాయి. ఇది చిగుళ్ల వ్యాధికి కారణమై, దంతాలు వదులై ఊడిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఒక రోజు పళ్లు తోముకోకపోవడం చిన్న విషయమేమీ కాదు. మీ మొత్తం శరీర ఆరోగ్యాన్ని రక్షించడానికి రోజుకు రెండుసార్లు పళ్లు తోముకోవడం తప్పనిసరి.



## టీల్ చీర మరియు వెల్వెట్ బ్లౌజ్‌లో ఆర్తి చికరా మెరిసిపోయింది

# కంగనా తరహాలో కీర్తి సురేష్ బిగ్ డ్రీమ్



సాధారణంగా హీరోయిన్ల కెరీర్ గ్రాఫ్ పెళ్లి తర్వాత స్లో అవుతుందని అంటారు. కానీ కీర్తి సురేష్ మాత్రం ఆ సెంటిమెంట్ కి చెక్ పెట్టేసింది. పెళ్లి తర్వాత ఆమె మరింత జోరుగా దూసుకెళ్తోంది. 'రివాల్వర్ రీటా' ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న కీర్తి, తన మనసులో ఉన్న ఒక 'బిగ్ డ్రీమ్' గురించి ఓపెన్ అయ్యింది. అది కేవలం నటనకు సంబంధించినది కాదు, సినిమా మేకింగ్ కి సంబంధించిన ఒక పెద్ద కల. ఇప్పుడు ఇదే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. కీర్తి సురేష్ తన ఇంటర్వ్యూలో క్యాజువల్ గా చెప్పిన ఒక మాట ఏమిటంటే.. ఆమె సొంతంగా ఒక స్క్రిప్ట్ రాసుకుంటోందట. అవును, కీర్తికి డైరెక్షన్ చేయాలనే ఆసక్తి ఎప్పటి నుంచో ఉందట. కేవలం గ్లామర్ డాల్ గా మిగిలిపోకుండా, ఒక క్రియేటర్ గా తనను తాను ప్రూవ్ చేసుకోవాలని ఆమె బలంగా కోరుకుంటోంది. ఇది నిజమైతే, కంగనా రనౌత్ లాగా కీర్తి కూడా 'లేడీ డైరెక్టర్' గా మెగాఫోన్ పట్టుకునే రోజు ఎంతో దూరంలో లేదు. యాక్టింగ్ చేస్తూనే డైరెక్షన్ చేయడం అనేది కత్తి మీద సాము లాంటిది. అజయ్ దేవగన్, కంగనా లాంటి కొద్దిమంది మాత్రమే ఈ ఫీట్ ని సక్సెస్ ఫుల్ గా చేయగలిగారు. ఇప్పుడు కీర్తి కూడా ఆ లిస్ట్ లో చేరాలని చూస్తోంది. ఇది ఆమెలోని మల్టీ టాలెంటెడ్ యాంగిల్ ని చూపిస్తోంది. 'మహానటి'గా సావిత్రి గారి బయోపిక్ లో నటించి మెప్పించిన కీర్తి, ఇప్పుడు నిజ జీవితంలో కూడా సావిత్రి గారిలా డైరెక్షన్ వైపు అడుగులు వేస్తుండటం యాదృచ్ఛికమే అయినా ఆసక్తికరంగా ఉంది. ఇక పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడుతూ, తన భర్త సినిమాలకు దూరంగా ఉంటారని క్లారిటీ ఇచ్చింది. "ఆయన సినిమాల జోలికే రారు, నాతో నటించే ప్రసక్తే లేదు" అని నవ్వేసింది. ఇది చూస్తుంటే కీర్తి తన ప్రొఫెషనల్ లైఫ్ ని, పర్సనల్ లైఫ్ ని ఎంత బ్యాలెన్స్ గా మైంటైన్ చేస్తుందో అర్థమవుతోంది. భర్త సపోర్ట్ ఉన్నా, తన కెరీర్ ని తన సొంత కాళ్ల మీదే నిలబెట్టుకోవాలనే తపన ఆమెలో కనిపిస్తోంది. మరోవైపు మహిళల భద్రత గురించి కీర్తి చేసిన వ్యాఖ్యలు ఆలోచింపజేసేలా ఉన్నాయి. తనకి, సమంతకి సంబంధించిన ఒక డీప్ ఫేక్ వీడియో క్లిప్ చూసి తాను ఎంతలా భయపడ్డానో చెప్పుకొచ్చింది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ, సెలబ్రిటీలకే కాదు సామాన్య మహిళలకు కూడా రక్షణ కరువవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. విదేశాల్లో ఉన్నంత కఠిన చట్టాలు ఇక్కడ కూడా రావాలని ఆమె కోరుకుంది.



## మాళవిక మోహనన్: ప్రతి ఫ్రేమ్‌లో చక్కదనం

## షారూఖ్ ఎందుకు ధనవంతుడో ఇప్పటికైనా తెలిసిందా?



ఇటీవలి కాలంలో సోషల్ మీడియాల్లో సెలబ్రిటీలపై చాలా సిల్లీ డిబేట్లు ఆశ్చర్యపరుస్తున్నాయి. కింగ్ ఖాన్ షారూఖ్ అంతటివాడు, వేల కోట్లు సంపాదించిన తర్వాత కూడా ఇంకా ధనవంతులు పెళ్లిలో ఎందుకు డ్యాన్సులు చేయాలి? అంటూ లాజిక్ లేని ప్రశ్నలు అడుగుతున్నారు. మొన్నటికి మొన్న ఒక ధనికుడి కుమార్తె పెళ్లిలో షారూఖ్ డబ్బుల కోసం డ్యాన్సులు చేసాడని కాస్త నీచంగానే మాట్లాడుతున్నారు.
నిజానికి షారూఖ్ లాంటి అగ్ర కథానాయకుడు, 12,500 కోట్ల ఆస్తులకు అధిపతి ఇలా ధనికుల పెళ్లిళ్లలో డ్యాన్సులు చేయాల్సిన అవసరం ఏమిటి? అతడు మరో రాహుల్ రాయ్ కాదు కదా? అంటూ కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అయితే కింగ్ ఖాన్ నేపథ్యం గురించి తెలిసిన వారు కానీ, అతడి పట్టుదల గురించి తెలిసిన వారు కానీ, డబ్బు విలువ గురించి అతడు తెలుసుకున్నది ఏమిటో తెలిసిన ఎవరైనా ఇలాంటి చెత్త ప్రశ్న అడగరు.
డబ్బు టు ద పవరాఫ్ డబ్బు. డబ్బు డబ్బును పెడుతుంది. సెలబ్రిటీ హోదా డబ్బును సృష్టిస్తుంది. అలాగే పెళ్లిళ్లలో డ్యాన్సులు చేసి అహూతులకు వినోదం పంచడం తప్పు ఎలా అవుతుంది. తమ అభిమాన తారను దగ్గరగా చూసుకోవడానికి పెళ్లి వేడుక ప్రజలకు ఒక వేదిక అవ్వొచ్చు కదా? అయినా స్టార్లు ఉన్నది కేవలం ప్రజలకు వినోదం పంచేందుకు మాత్రమే. స్టేజీ ఎక్కిన రెండు మూడు గంటలలోనే 4-5 కోట్లు సంపాదించుకునే అవకాశం ఎంతమందికి ఉంది? చాలా సులువుగా ఆదాయాన్ని ఆర్జించడానికి ఉన్న అవకాశాన్ని వదులుకోవాలా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు రెండో వైపు నుంచి కూడా ఉన్నాయి కదా? కనీస ఇంగితం లేకుండా, షారూఖ్ ఖాన్ ధనికుల పెళ్లిలో డ్యాన్సులు చేస్తున్నాడు.. డబ్బు కోసం కక్కుర్తి పడుతున్నాడు! అంటూ మాట్లాడటం సబబేనా? 5 కోట్లు సంపాదించడానికి ఒక సామాన్య ఉద్యోగికి లేదా మధ్యతరగతి ప్రజలకు ఒక జీవితం సరిపోతుందా? అనేది కూడా ఇక్కడ పరిగణించాలి. షారూఖ్ ఒకప్పుడు సరైన వసతులు లేని పేదరికం నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకుని అంచెలంచెలుగా ఎదిగిన స్టార్. అతడు పుట్టుకతోనే సిల్వర్ స్పూన్ నోట్లో పెట్టుకుని పుట్టలేదు. అందువల్ల డబ్బు కష్టం తెలిసినవాడు. ఇప్పుడు సునాయాసంగా గంటలోనే కోట్లు సంపాదించుకునే అవకాశం వస్తే కాదని అనగలడా?
చాలామంది సంపాదించడం తెలియనివాళ్లు కామెంట్లు చేస్తే అది పట్టించుకోవాల్సిన పని లేదు. ఒక అభిమాని చాలా సింపుల్ గా %--%అందుకే అతను అత్యంత ధనవంతుడు అయ్యాడు%--% అని క్యాప్షన్ ఇచ్చాడు. షారూఖ్ తన పెళ్లిలో డ్యాన్సులు చేయాలని వధువు కోరుకుంది అంటే అతడిని మించిన ధనికురాలు అని దాని అర్థం. ఖాన్ ఈ పెళ్లిలో డ్యాన్సులు చేస్తే తప్పేమీ లేదని ఒక నెటిజన్ వ్యాఖ్యానించారు. ఆమె జస్టిన్ బీబర్ కోసం అడిగింది.. కానీ %బా=ఖ% వచ్చాడు! అందుకే ఆమె అతడితో నృత్యం చేయలేదు.. అని కూడా ఒక వ్యక్తి సరదాగా కామెంట్ చేసారు. ప్రకటనలు, నృత్యాలతోనే అతడు టామ్ క్రూజ్ కంటే ధనవంతుడయ్యాడని ఒక అభిమాని గుర్తు చేయడం విశేషం.